విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 25 డిసెంబరు 2024 8 పేజీలు

సీపీఐ శత వార్షికోత్సవాలకు నగరం ముస్తాబు

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా విజయవాడ ముస్తాబైంది. పార్టీ కార్యాలయాలు, పార్టీ అనుబంధ సంఘాల కార్యాలయాలకు మరమ్మతులు చేసి రంగులు వేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో ఎర్ర జెండాలు, తోరణాలతో తీర్చిదిద్దారు. వంద సంవత్సరాలకు గుర్తుగా ఆకర్షణీయమైన నినాదాలు, చిహ్నాలతో ఫ్లెక్సీలు రూపొందించి చూపరులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు నాయకులు విగ్రహాలు, వారి పేరుతో ఉన్న పార్కులు, స్థలాలలో తోరణాలు కట్టారు. దాదాపు నెల రోజుల నుంచి సీపీఐ, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ప్రణాళికబద్ధంగా రాత్రింబవళ్లు పని చేసి సీపీఐ శత వార్షిక సంబరాలు జరుపుకోవటానికి ఉత్సాహంగా ఉన్నారు.

ఇబ్రహీంపట్నం కూడలిలో..

ఇబ్రహీంపట్నంలో..

సీపీఐ శత వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం రింగ్ సెంట ర్‌ను సీపీఐ కార్యకర్తలు సుందరంగా తీర్చిదిద్దారు. 99 సంవత్సరాలు వీరోచిత పోరాటాలు నిర్వ హించి ఎన్నో గన విజయాలు సాధించిన ఏకైక ఎర్ర జెండా పార్టీగా ఘనతకెక్కిన సీపీఐ ఈ నెల 26వ తేదిన 100వ సంవత్సరంలోకి అడుగుపెట్ట టాన్ని పురస్కరించుకుని ఇబ్రహీపట్నంలో నాలుగు జాతీయ రహదారుల కూడలిగా ఉన్న రింగ్‌సెంట ర్‌ను సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యక ర్తలు, వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఫ్లెక్సీలు, ఎర్రజెండాలు, ఎర్రతోరణాలతో అలంకరించే పనులను చురుకుగా సాగిస్తున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్.కోటేశ్వర రావు, ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుద్ది రమేష్, సీపీఐ అనుబంధ సంఘాల నాయకులు టి.సుబ్బారావు, జోజి, కన్నా వెంకటేశ్వరరావు, బి.నరసింహారావు తదితరులు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

అలీనగర్‌లో..

తుమ్మలపల్లి కళాక్షేత్రంవద్ద..

సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో ఈ నెల 26నుంచి 30వ తేది వరకు జరుగనున్న సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం గుంటూరు మల్లయ్యలింగంభవన్ నుంచి వీడియో సందేశాన్ని విడుదల చేశారు. భారతదేశ స్వాతంత్ర్యం లక్ష్యంగా... దేశంలో సామ్యవాద వ్యవస్థ స్థాపన కోసం 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 26వ తేది నాటికి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని డివిజన్‌లలో, నియోజకవర్గాలలో, మండల స్థాయిలో గ్రామగ్రామాన సీపీఐ పతాకాలు ఆవిష్కరిస్తారని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 26 నుంచి 30వ తేది వరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో భారీ బహిరంగ సభలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. 26న ఉదయం గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం నుంచి గాంధీ పార్కు వరకు భారీ ప్రదర్శన, అనంతరం అక్కడ బహిరంగ సభ జరుగుతోందని, అదేరోజు సాయంత్రం 6 గంటలకు మంగళగిరిలో కూడా బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే 27న పొన్నూరులో 28న తాడికొండలో, 29న ప్రత్తిపాడులో, 30న తెనాలి పట్టణంలో వార్షికోత్సవ సభ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆయా ప్రాంతాలలో జరిగే సభలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రేపు గుంటూరులో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలు

- హాజరుకానున్న రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ
- ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలి
- నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం నినాదంతో ఆవిర్భవించిన సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. స్థానిక చౌడవరం చంద్రరాజేశ్వరరావు నగర్‌లో మంగళవారం జరిగిన కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు నిర్వహించి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో రైతాంగ ఉద్యమాన్ని నిర్వహించడంతోపాటు కార్మిక వర్గానికి అండదండగా ఉండి వారి కనీస వేతనాలు పనిభద్రత తదితర సౌకర్యాలను సాధించడంలోనూ సీపీఐ ముందుండి పోరాటాలు నిర్వహించిందని గుర్తుచేశారు. భారతదేశంలో రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బడా భూస్వాములు, పారిశ్రామికవేత్తల వ్యతిరేక విధానాలను ఎదిరిస్తూ జాగీర్దారీ జమీందారీ విధానాన్ని రద్దు చేయాలని పేద, బడుగు, బలహీన వర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ వారి శ్రేయస్సు కోసం పాటుపడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 26వ తేదీన శత వార్షికోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సీపీఐ

మిగతా 2 లో

గోరంట్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులపై పెమ్మసాని సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గోరంట్ల వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులు ఆలస్యంపై కార్పొరేషన్ అధికారులతో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమావేశం నిర్వహించారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని ఎంపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులతో పెమ్మసాని చర్చించారు. గోరంట్ల వాటర్ ట్యాంకు నుంచి నగరంలోని అని ప్రాంతాలకు నీటి సరఫరా చేసేందుకు తగు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. నగరంలో నీటి సరఫరాకు అన్ని

సౌకర్యాలు ఉన్నప్పటికీ సరఫరా వ్యవస్థ మాత్రం సరిగా లేనందున సమస్యలు తలెత్తుతున్నాయని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ తెలిపారు. ఇలాగే ఉంటే రాబోయే వేసవి కాలంలో సమస్య మరింత జఠిలం అయ్యే అవకాశం ఉందని పెమ్మసాని అన్నారు. నీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేసి నగర ప్రజలతో పాటు విలీన గ్రామాల్లో సైతం నీటిని సకాలంలో అందించాలని ఆదేశించారు. చెత్త సేకరణకు సంబంధించి ట్రాక్టర్లను ఉపయోగించాలని గతంలోనే ఆదేశించినా నేటికీ అమలు కానీ నేపథ్యంలో అధికారులను పెమ్మసాని ప్రశ్నించారు. ట్రాక్టర్ల సేకరణకు సంబంధించి టెండర్ల దశలోనే కాంట్రాక్టు ఉందని అధికారులు వివరణ ఇచ్చారు. ప్రస్తుతానికి పలు అద్దె ట్రాక్టర్లు ఉపయోగిస్తున్నా సరే, పూర్తిస్థాయిలో శానిటేషన్ నిర్వహణకు ట్రాక్టర్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణ నిమిత్తం ఇరిగేషన్ అధికారులతో పెమ్మసాని సమీక్ష నిర్వహించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణ పనులు సంబంధించి

మిగతా 2 లో

ఘనంగా కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కూచిపూడి సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో పతాక స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ అన్నారు. ఈ నెల 27 నుండి 29 వరకు మూడు రోజులపాటు కృష్ణాజిల్లా మొవ్వ మండలం కూచిపూడిలో నిర్వహించనున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలకు చేయవలసిన ఏర్పాట్లపై మంగళవారం కూచిపూడిలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఏపి స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూచిపూడి నాట్య క్షేత్రమైన కూచిపూడిలో ఈ నెల 27న ప్రారంభించి 29 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయాలని, ప్రదర్శనలు ఇచ్చేందుకు దేశ విదేశాల నుంచి ముఖ్యంగా రష్యా, కెనడా, అమెరికా, జపాన్, జర్మని నుంచి కళాకారులు తరలి రానున్నారన్నారు. 29వ తేదీ ఆదివారం రెండు వేలకు పైగా కళాకారులతో మహా బృంద నృత్యం ఉంటుందన్నారు. కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల ద్వారా కూచిపూడి సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సంకల్పంతో నిర్వహించే ఈ

మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

రేపు గుంటూరులో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలు

నూరు వసంతాల వేడుకలను గుంటూరులో ఘనంగా నిర్వహిస్తున్నట్లు, దానిలో భాగంగా 26న ఉదయం 10 గంటలకు బ్రహ్మానందరెడ్డి స్టేడియం నుంచి జరిగే ఎర్రదండు ప్రజాప్రదర్శన, బహిరంగ సభలో నగరంలోని ప్రజలు యావత్తు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర కార్యవర్గ సభ్యులు దేవా నాయక్, బత్తుల శ్రీనివాసరావు, హుస్సేన్ బి, మస్తాన్, మౌలాలి, శీను, నక్షత్ర, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులపై సమీక్ష

డీపీఆర్ అంశాలపై అధికారులతో చర్చించారు. విస్తరణ పనులకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి డీపీఆర్‌లను అధికారులు పంపించారు. అయితే ఆధునీకరణ డీపీఆర్‌లు ఇంకా సిద్ధం చేయాల్సింది ఉందని అధికారులు తెలియజేశారు. నాబార్డ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ డీపీఆర్‌ఓ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఛానల్, నల్లమడ డ్రైన్ తదితరాంశాలపై కూడా అధికారులతో పెమ్మసాని సమీక్షించారు.

ఘనంగా కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు

కార్యక్రమాలను విజయవంతం చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడికి గుర్తింపు తీసుకొచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు, జడ్పీ సీఈఓ కన్నమనాయుడు, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ సీఈఓ డా. తాడేపల్లి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రామ లక్ష్మణ్, కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఉత్సవ కమిటీ కన్వీనర్, ప్రవాస భారతీయుడు డా. వేదాంతం వెంకట నాగ చలపతిరావు, కూచిపూడి కళాపీఠం వైస్ ప్రిన్సిపల్ డా. చింతా రవిబాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్రాంత సాహితీ శ్రామికుడు పెనుగొండ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అవిశ్రాంత సాహితీ శ్రామికుడు పెనుగొండ లక్ష్మీ నారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ దక్కడం గర్వకారణమని అభ్యుదయ కవి పాపినేని శివశంకర్ అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రం, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది.

ఈ సందర్భంగా పాపినేని శివశంకర్ మాట్లాడుతూ పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం మన రాష్ట్రానికి, గుంటూరు సీమకు గర్వకారణమన్నారు. శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పెనుగొండ లక్ష్మీనారాయణ ఇటీవల వ్రాసిన గుంటూరు సీమ సాహిత్య చరిత్ర అనే గ్రంథంలో అనేక విషయాలు వెల్లడించారన్నారు. అభ్యుదయ సాహిత్యాన్ని సమాజానికి అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యాజీ, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాషువా విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎన్.కాళిదాసు, విప్లవ రచయితల సంఘం నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన సీపీఐ కార్యాలయం

విశాలాంధ్ర-తాడేపల్లి : సీపీఐ శత వసంత ఉత్సవాల సందర్భంగా తాడేపల్లి పట్టణ పరిధిలోని గేటు సెంటర్ వద్ద ఉన్న సీపీఐ కార్యాలయం విద్యుత్ కాంతులతో ముస్తాబైంది. ఈ సందర్భంగా సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య మాట్లాడుతూ సీపీఐ శత వసంత ఉత్సవాలు సందర్భంగా వేడుకలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసినట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన తాడేపల్లి ప్రాంత సీపీఐ కార్యాలయం(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్) ఎదుట అలాగే తాడేపల్లిలోని పలు ప్రాంతాలలోని సీపీఐ స్థూపాల వద్ద ఉదయం 9 గంటల నుంచి సీపీఐ(ఎర్రజెండాలను) ఆవిష్కరణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే సాయంత్రం మంగళగిరిలో భారీ బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. ఈ నెల 26వ తేదీన జరిగే సీపీఐ శత వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి సీపీఐ శతవసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

నోట్ : ఈ వార్తకు యాడన అబ్లిగేషనం ఉంది. ఫొటోతో ప్రచురించగలరు.

క్రైస్తవ సోదరులకు గోపిరెడ్డి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ఎస్సీ నాయకులు, జడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, పంగులూరి విజయకుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, 12వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జ్ గంటనపాటి, గాబ్రియేల్, మైలేరి మార్కు, ఎడ్వర్డ్ మనోహర్ ,14వ వార్డు ఎస్సీ నాయకులు పాతర్ల చిన్ని, భూదాల కళ్యాణ్, రుక్మిణి బాబు, తలారి బాలరాజు, అమరారపు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

22వ ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-తెనాలి : మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగుదేశం రాష్ట్ర నాయకుడు సేవరత్న సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో తెనాలి బస్టాండ్ వద్ద 22వ ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టుకతోనే క్రీస్తు శకం క్రీస్తు పూర్వం ప్రారంభమయ్యాయని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, పిల్లి మాణిక్యారావులు క్రిస్మస్ కేకను కట్ చేశారు. గ్రాండ్ క్రిస్మస్ నిర్వాహకులు సుద్దపల్లి నాగరాజు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్, టిడిపి రాష్ట్ర నాయకులు నలుకుర్తి రమేష్, జ్యోతుల బాబి బిషన్, పినపాటి జాన్‌పాల్, రాజేంద్రప్రసాద్, డాక్టర్ డేవిడ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

‘బాదుడే-బాదుడు’ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలుపై మోపిన కరెంటు ఛార్జీల పెంపుపై ఈ నెల 27న పొన్నూరు రోడ్డులో ఉన్న విద్యుత్ భవన్ వద్ద చేపట్టే ‘బాదుడే- బాదుడు’ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

సీపీఐ శత వార్షికోత్సవాలకు తుళ్లూరు మండలం సిద్ధం

విశాలాంధ్ర-తుళ్లూరు : అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలంలో ఈ నెల 26న జరగనున్న సీపీఐ శత ఉత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. సీపీఐ జెండా దిమ్మెలకు కొత్తగా రంగులు వేస్తూ, గ్రామాలన్నింటినీ ఉత్సవాలకు అనుగుణంగా అలంకరిస్తున్నారు. తుళ్లూరు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఒక కుటుంబంలా కలిసి ఈ వేడుకలను విజయవంతం చేయడం కోసం శ్రమిస్తున్నారు. ఈ ఉత్సవాలు మండలంలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే కాకుండా, సీపీఐ సిద్ధాంతాలను యువతకు చేరవేసేలా సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ రావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కంభంపాటి దేవుని దయ, ఏఐటీయూసీ నాయకులు షేక్ నాగుల్ మీరా, కుర్ర అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు జీవితం స్ఫూర్తిదాయకం: దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : క్రీస్తు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ అంటే ఏసుక్రీస్తును స్మరించుకునే సంతోషకరమైన సమయమన్నారు. ప్రపంచంలోని ప్రజలందరి మధ్య ప్రేమ, సహనం, కరుణ పాదుకొల్పే ఏసు బోధనలను గౌరవించటానికి ఇదొక మంచి రోజన్నారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం వంటి వాటిని తన జీవితం ద్వారా మానవాళికి అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 25 అర్జీలు

విశాలాంధ్ర- ఫిరంగిపురం: మండలంలోని నుదురుపాడు గ్రామ సచివాలయం వద్ద సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న రైతులు నుంచి భూ సమస్యలకు సంబంధించి 25 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ జె.ప్రసాదరావు తెలిపారు. అడంగల్, పట్టాదారు పాసు పుస్తకాలు కోసం 20 అర్జీలు వచ్చాయనీ, భూమి కొలతలకు సంబంధించి 5అర్జీలు స్వీకరించామని తహశీల్దార్ వివరించారు. అర్జీలను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన సమయం లోపు సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఇవో జె.శ్రీనివాసరావు, మండల సర్వేయర్ జి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్. అబ్దుల్‌రహమాన్, వీఆర్వో షేక్ బాజీ సైదులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
లక్ష్మీపురం బ్రాంచ్
డోర్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు -522007. ఫోన్ : 0863-2272003. Mail:lakshm@bankofbaroda.com

ఋణగ్రహీతకు డిమాండ్ నోటీసు
(SARFAESI ACT, 2002 లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్(2) క్రింద)

ఋణగ్రహీత : శ్రీమతి పుల్లకందం ఐశ్వర్య, భర్త : పి. పవన్ కుమార్, నివాసము : 39-132, ఫ్లాట్ నెం.504, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, నెహ్రూనగర్, 5వ లైను, గుంటూరు-522001, హామీదారుడు : శ్రీ నందిపాటి హనుమాన్, తండ్రి : యన్.సాంబశివరావు, డోరు నెం.24-5-17, ఆర్. అగ్రహారం, గుంటూరు-522003.
విషయము : బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచ్ నుండి మంజూరు చేయబడిన ఋణ సౌకర్యములు గురించి.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా తేది.13-12-2024న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు పచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.08-11-2024 నుండి నిరర్థక ఆస్తిగా(ఎన్‌పిఎ) పరిగణింపబడినది.
ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తం తేది.08-12-2024 నాటికి రూ.18,42,231.29 పై॥ (అక్షరాల పద్దెనిమిది లక్షల నలభైరెండు వేల రెండు వందల ముప్పైఒక్క రూపాయలు మరియు పైసలు ఇరవైతొమ్మిది మాత్రమే) ప్లస్ ది.09-12-2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర చార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించిన బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

ఆస్తి వివరములు :
గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, పూర్వం గోరంట్ల పంచాయతీ ఏరియా, ప్రస్తుతం గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలోని గోరంట్ల గ్రామము, డి.నెం.162 లోని మొత్తం ఎ.16.10 సెంట్ల విస్తీర్ణము అందులోని ఎ.1.41 సెంట్ల విస్తీర్ణమును విజిటీ ఉడా, విజయవాడ లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్లుగా మార్చిన తరువాత అందులోని ప్లాట్ నెం.78 కి చెందిన 240 చ॥గు॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు** : ప్లాట్ నెం.77 యొక్క స్థలము -60 అ॥; **దక్షిణం** : గాదె జ్యోతి కుమారికి చెందిన ప్లాట్ నెం.73 -36 అ॥, **పడమర** : ప్లాట్ నెం.79 యొక్క స్థలము -60 అ॥, **ఉత్తరం** : 33 అ॥ల వెడల్పుగల రోడ్ - 36 అ॥. పై హద్దుల మధ్యగల 240 చ॥గు॥లు లేదా 200.67 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము.
స్థలం : గుంటూరు, తేది : 13-12-2024 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

రావినూతల శ్రీరామమూర్తి ప్రథమ వర్ధంతి



విశాలాంధ్ర-తెనాలి : అభ్యుదయ కళాసమితి తెనాలి ఆధ్వర్యంలో మంగళవారం అభ్యుదయ కళాసమితి మాజీ అధ్యక్షులు, రచయిత, నటుడు, దర్శకుడు, సినీ అసోసియేట్ దర్శకుడు కే.శే.రావినూతల శ్రీరామమూర్తి ప్రథమ వర్ధంతి సభ గాంధీనగర్‌లో కవిరాజాపార్కు సీనియర్ సిటిజన్ హాలులో జరిగింది. కళాసమితి కార్యనిర్వాహక కార్యదర్శి బెల్లంకొండ వెంకట్ రావినూతల శ్రీరామమూర్తి జీవిత విశేషాలను వివరించారు. అలపర్తి వెంకటేశ్వరరావు సభకు స్వాగతం పలికారు. సభకు రచయిత, గాయకులు పొన్నపల్లి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహిత్య సాంస్కృతిక రంగాలకు సంపూర్ణత్వం ఆపాదించిన నాడే ఆకళలు వెలుగొందుతాయని నమ్మి ఆ బాటలో పయనించిన ఆదర్శకళామూర్తి రావినూతల శ్రీరామమూర్తి అన్నారు. సాహిత్యం, సంగీతం, నాటకం, నాటికలు, జానపదకళారూపాలను రాష్ట్ర, రాష్ట్రేతరంగా ప్రదర్శించిన శ్రీరామమూర్తి బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. అధ్యక్షత వహించిన సుబ్బారావు మాట్లాడుతూ కళాకారులందరికీ ఆత్మీయులుగా, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి అన్నారు. నంది నాటకోత్సవాల్లో తెనాలికి ప్రప్రథంగా నందిని తీసుకొచ్చిన ఘనత శ్రీరామమూర్తిదేనన్నారు. రచయిత్రి షేక్ అస్మితున్నిసా మాట్లాడుతూ పాటల మాటల రచనల్లో శ్రీరామమూర్తి ఉద్దండుడన్నారు. సీనీరంగంలో కూడా సహకార దర్శకునిగా ఎంతో కృషి చేశారని ఆ చిత్రాలు శతదినోత్సవాలకు నోచుకున్నాయని చెప్పారు. రావినూతలపై పద్యాలు, గేయాలు రాసి వాటిని గానం చేశారు. సభాప్రారంభంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రావినూతల శ్రీరామమూర్తి కుమారుడు రావినూతల ప్రకాష్, కుమార్తె లక్ష్మీఅన్నపూర్ణ, బంధుమిత్రులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. సభ ప్రారంభంలో రావినూతల రాసిన గేయాలను మహిళామణులు, గాయకులు అలపర్తి వెంకటేశ్వరరావు, వెలగా సుభాష్‌చంద్ర బోస్, దినేష్, బెల్లంకొండ వెంకట్, త్రివేణి, అపర్ణ, శిరీష, లీలావతి, శుశ్రుత, హరిత, పాటలు పాడి అలరించారు. రఘునాధరావు, బొల్లిముంత కృష్ణ, దేవిశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శత వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తుళ్లూరు : సీపీఐ శత వసంతోత్సవాల పోస్టర్‌ను ఆ పార్టీ నాయకులు మంగళ వారం ఆవిష్కరిం చారు. ఈ సంద ర్భంగా మండల పరిధిలోని సీపీఐ కార్యాల యాలు, దిమ్మెలకు ప్రత్యేక రంగులు అద్దారు. తాడికొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ సీపీఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ ఏడాదిలోకి అడుగుపెట్టిందని తెలి పారు. శత వసంతాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని, ఈ నెల 26న జరిగే వేడుకలను జయప్రదం చేయాలని ప్రజ లను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరావు, నియోజకవర్గ అధ్యక్షులు కంభంపాటి దేవనిదయ, ఏఐటీయూసీ నాయకులు షేక్ నాగుల్ మీరా, కుర్రా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిపై జగన్ స్పందన హాస్యాస్పదం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి పేరు కూడా పలకటానికి ఇష్టప డని జగన్‌మోహన్ రెడ్డి నేడు డబ్బు మొత్తం అమరావ తిపై ఖర్చు పెడుతున్నారని గగ్గోలు పెట్టడం హాస్యాస్ప దంగా ఉందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహ మ్మద్ నూర్ ఒక ప్రకటనలో అన్నారు. మూడు రాజ ధానుల పేరుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అటకెక్కించా రని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరా వతి టకి ప్రపంచ బ్యాంక్ రూ.15 వేల కోట్లు ఫైనాన్స్ ఇస్తుందని, దీంతో అమరావతి ఎక్కడైతే ఆగిపోయిందో అక్కడి నుంచే నారా చంద్రబాబు నాయుడు మొదలు పెట్టబోతున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తుంటే వైసీపీ నాయకులు మాత్రం రాష్ట్రాన్ని మరెక్కడుకో తీసుకువెళ్ళు తున్నారని విమర్శించారు. తెలుగువారు గర్వపడేలా అమరావతిని మోడల్ రాజధానిగా చంద్రబాబు తీర్చిదిద్దబోతున్నారని అన్నారు.

తాడేపల్లిలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణ పరిధిలోని స్థానిక బోసుబొమ్మ సెంటర్ సమీపంలోని సీపీఎం కార్యాలయం వెనుక మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. సయ్యద్ మహమ్మద్ అనే వ్యక్తికి చెందిన దాబా ఇంటిలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. ఫ్రిడ్జ్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడం వలన మంటలు చెలరేగాయి. మంగళ గిరి ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన గృహాన్ని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు సందర్శించి అధికారులకు ఫోన్‌లో జరిగిన నష్టాన్ని చెప్పి వారికి అండగా నిలబడాలని కోరారు.

శ్యాం బెనగల్‌కు సంతాపం

విశాలాంధ్ర-తెనాలి : ప్రముఖ సినీదర్శకులు, ఫిలిం సొసైటిల ప్రముఖులు శ్యాంబెనగల్ మృతి పట్ల పలు సంస్థలు, ప్రముఖులు మంగళవారం తమ ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలి పారు. తెనాలి కల్చరల్ ఫిలింసొసైటి, చిల్డ్రన్స్ కల్చరల్ ఫిలిం సొసైటి, కళా సమితి, ఇస్కఫ్, శాంతి స్నేహ సంఘాలు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలియజే శాయి. తెనాలి కల్చరల్ ఫిలింసొసైటి అధ్యక్ష, కార్యద ర్శులు డా.రావిపాటి వీరనారాయణ, ఉపాధ్యక్షులు రామరాజు, గుత్తా వెంకటరత్నం ప్రధాన కార్యదర్శి బొల్లిముంత కృష్ణ, ఇస్కఫ్ నాయకులు బెల్లంకొండ వెంకట్‌లు సంతాపం తెలిపారు.

సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేయరాదు

విశాలాంధ్ర-మంగళగిరి : సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశా లలో డంపింగ్ చేయకూడదని యజ మానులు, డ్రైవర్లు, సిబ్బందిని మంగళ గిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. మంగళవారం గ్రామీ ణ పోలీస్ స్టేషన్‌లో సెప్టిక్ ట్యాంక్ యజమానులు, డ్రైవర్లు, సిబ్బందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను డంపింగ్ చేయడం వలన వాటి నుంచి వచ్చే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎట్టి పరిస్థితులలో ఎక్కడబడితే అక్కడ వ్యర్థాలను విడుదల చేయరాదన్నారు. ఈ విషయం ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్ భాష దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో మాత్రమే వ్యర్థాలను వదిలివేయాలని ఎస్ఐ వెంకట్ వారికి సూచించారు. లేకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మౌనికశ్రీని అభినందించిన ఎంపీ

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని ఏటుకూరు రోడ్డు సూర్యదేవర పేటకు చెందిన బోడేపూడి రామా రావు, నాగస్వప్న దంపతుల కుమార్తె మౌనికశ్రీ జ్ఞాపకశక్తిలో విశేష ప్రతిభ కనబరుస్తోంది. మౌనికశ్రీకు తాజాగా లండన్‌కు చెందిన 'వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం లభించింది. ప్రపంచంలోని వివిధ దేశాలు, వాటి జాతీయ చిహ్నాలు పేర్లు, మొత్తం 65 పేర్లు కేవలం 55 సెకన్లలో చెప్పి రికార్డు సాధించింది. 12 సంవత్సరాల వయస్సుకే ఇప్పటికీ 53 రికార్డులు సాధించింది. ఈ రికార్డుకు సంబంధించిన రికార్డు ధృవీకరణ పత్రం, మెడల్‌ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదగా అందుకున్నది.

సీపీఐ శతవసంతాలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తెనాలి : సీపీఐ వందేళ్ల ఉత్సవాలను కొల్లిపర మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జండా ఆవిష్కరణలతో సభలు, సమావేశాలు జయప్రదం చేయాలని కొల్లిపర మండల సిపిఐ కార్యదర్శి తుంగా బాలస్వామి ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 26వ తేదీన అన్ని గ్రామాల్లో జండాలు ఎగరవేయాలని, బహిరంగ సభలు సాంస్కృతిక ప్రదర్శనలుంటాయని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. మండల గ్రామాలు తూములూరు, దావులూరు, కొల్లిపర, హనుమాన్‌పాలెం, సిరిపురం, శివలూరు, దంతులూరు, మున్నంగి, వల్లభాపురం గ్రామాల్లో కార్యకర్తలు జండాల ఆవిష్కరణకు సంసిద్ధులయ్యారని పేర్కొన్నారు. 26వ తేదీన నుండి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వర్షంలో ధాన్యం

విశాలాంధ్ర-తాడేపల్లి : ధాన్యం విషయంలో నిర్లక్ష్యం వహించ వద్దు... కల్లంలోకి రాగానే కొనేయండని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినా.. తాడేపల్లి మండల అధికారులకు ఎందుకింత నిర్లక్ష్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉండవల్లి గ్రామ రైతులు ధాన్యాన్ని దేవాదాయ శాఖ భూముల్లో పోసి వర్షాలు పడే విధంగా ఉన్నాయి త్వరగా ధాన్యాన్ని కొనండని రైతు భరోసా అధికారులను అడగగా అధికారులు నిర్లక్ష్యంగా ధాన్యంలో అక్కడక్కడ మట్టి గడ్డలు ఉన్నాయి అవి కూడా తొలగించి రండి అని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో రైతులు కంగుతిన్నారు. ఉండవల్లి అధికారుల నిర్లక్ష్యానికి ధాన్యం వానలో తడుస్తున్నాయి. ఈ సన్నని జల్లు భారీ వర్షం గా మారకముందే ఉన్నతాధికారులు కలుగజేసుకొని ధాన్యా న్ని కొనుగోలు చేయాలని ఉండవల్లి రైతులు కోరుతున్నారు.

సామాజిక ఉద్యమకారుడు పెరియార్ రామస్వామి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామాజిక ఉద్యమకా రుడు పెరియార్ రామస్వామి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఆయన 51వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారుడు రామస్వామి అన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, అలాగే బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం చేసి, పేద వర్గాలను చైతన్యం చేసి వారి జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప యోధుడు రామస్వామి అని కొనియాడారు.

కరెంట్ చార్జీల పెంపుపై వైసీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి: వైసీపీ అధినేత జగన్ పిలుపు మేరకు మంగళ గిరి నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన జరిగే విద్యుత్ చార్జీలు బాదుడుపై వైసీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి(డీవీఆర్), మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, అమరా నాగయ్య, తాడిపోయిన శివ గోపయ్య, నాలి వెంకటకృష్ణ, ఆకురాతి రాజేష్, దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, దామర్ల కుబేర స్వామి, పారేపల్లి రామకృష్ణ, దొడ్డక కృష్ణ, గంపల గంగాధర్, తాడిపోయిన సుబ్బారావు, తాడిపోయిన సురేష్, బొక్క ఆగస్టియన్, షేక్ మాలిక్ బాబు, షేక్ సుభాని, నాగయ్య, సుబ్బారావు, గంజి షణ్ముఖ్ పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి, ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మంగళగిరి : అక్రమంగా మట్టి, ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతమైన నవులూరులో అక్రమ మట్టి తవ్వకాలు ఇసుక రవాణా చేస్తున్న వారిపై తహశీల్దార్ వద్ద రూ.5 లక్షల పూచికత్తుతో బైండోవర్ చేశారన్నారు. బైండోవర్ చేసిన తర్వాత ఎవరైనా సరే తిరిగి నేరాలకు పాల్పడితే వారి వద్ద నుంచి రూ.5 లక్షలు జప్తు చేయబడుతుందన్నారు. మైనింగ్ శాఖ నుంచి తగు అనుమతి పత్రాలు కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. ఇప్పటికే నవులూరు తదితర గ్రామాలలో అక్రమ మట్టి, ఇసుక రవాణా చేస్తున్న 15 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారని ఎస్ఐ తెలిపారు.

CHANGE OF NAME

I, CHINTAKRINDI MOHANA RAO (Old Name), S/o. Chintakrindi Lakshmi Narayana, Resident of D.No.39-4-285, Ward No.08, Nehru Nagar 10th Lane, Guntur - 522001, Guntur District, Andhra Pradesh. I have changed my name as CHINTAKRINDI MOHAN RAO (New Name) S/o. Chintakrindi Lakshmi Narayana. Hereafter my name is known as CHINTAKRINDI MOHAN RAO (New Name) S/o. Chintakrindi Lakshmi Narayana.

జిల్లా స్థాయిలో నులకపేట విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నులకపేట విద్యార్థిని బి.మరియ మేఘన జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించడం జరిగింది. గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లో విజేతలకు రూ.1500లు నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికేట్, మెమెంటో జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా డీఈఓ సీవీ రేణుక విద్యార్థినిని, గైడ్ టీచర్‌గా వ్యవహరించిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు షేక్ షాహిద్ అలీని జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, జిల్లా విద్యాశాఖ అధికారి సీవీ రేణుక, డిప్యూటీ విద్యాశాఖ అధికారి జి.శాంతకుమారి, గుంటూరు రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్(ఉర్దూ) ఎండీ ఖాసిం, మండల విద్యాశాఖ అధికారి డి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వనజ కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

విజ్ఞాన్ ఫార్మసీలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జనవరి 30 నుంచి మూడు రోజుల పాటు విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీని వాస బాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కాన్ఫ రెన్స్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస బాబు మాట్లాడుతూ 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్-ఏ ప్యూచరి స్టిక్ అప్రోచ్' అనే అంశంపై మూడు రోజుల పాటు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ను 'నెక్స్‌జెన్ ఫార్మా కనెక్ట్-2025' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని తెలి యజేసారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటు కుమార్ ఎం.పటేల్, గౌరవ అతిథు లుగా ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్‌లు డాక్టర్ ఎస్ఎల్ఎన్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఎం.వెంకట రమణ, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, కన్వీనర్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, తెనాలి(మం), సంగం జాగర్లమూడి గ్రామం, డోర్.నెం.1-33 కాపురస్థురాలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు గారి కుమార్తె యార్లగడ్డ లీలారాణిగారి సూచనమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు మరియు వారి సోదరుడు యార్లగడ్డ వెంకట సూర్యతేజ గార్ల పేరిట రేపల్లె సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో దఖలు దస్తావేజు నెం:4258/2017గా రిజిస్టరు కాబడిన దస్తావేజు తాలూకు ఆస్తి అనగా రేపల్లె సబ్.డి. & మునిసిపాలిటీ, రేపల్లె గ్రామ డి.నెం.239/2బి య.5-84సెంట్లలో చ.గ.322లు స్థలము అందలి ఆర్.సి.సి.ఇంటిని సర్వ సంపూర్ణ హక్కుభుక్త ములతో నాక్లయింటు, వారి సోదరుడు అనుభవించుచున్నారు మరియు యార్లగడ్డ లీలారాణి గారి పేరుతో డి.03-12-2018న విక్రయ ద.నెం.6735/2018 యస్.ఆర్.ఓ. రేపల్లెలో రిజిస్టరుకాబడిన దస్తావేజు తాలూకు ఆస్తి అనగా, భట్టిప్రోలు సబ్.డి॥.పెదపులి వర్రు సర్వే నెం.27/1 య.1-00సెంట్లు భూమిని సర్వ సంపూర్ణ హక్కులతో లీలారాణిగారు అనుభవించు చున్నారు. అట్టి ఆస్తులకు చెందిన ఒరిజినల్ దస్తావేజులు అనగా 1)4258/2017, 2)3072/ 2015, 3)2417/1989, 4) 2179/1989, 5)6735/2018 యస్.ఆర్.ఓ.రేపల్లెలో రిజిస్టర్ కాబడిన దస్తావేజులతోపాటు మరికొన్ని డాక్యుమెంట్లను ఒక కవర్లో పెట్టుకుని జిరాక్స్‌తీయ నిమిత్తం డి.16-12-2024న రత్నాటాకీసు సెంటర్, శివాజీ బొమ్మదగ్గర, తెనాలి నందు జిరాక్స్ తీయించుకుని తిరిగి ఇంటికి వెళ్ళు క్రమంలో పోయినవి. ఆ చుట్టుపక్కల ఎంత విచారించినను సదరు పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు గల కవరు దొరికియుండలేదు. కావున ఎవరికైనా సదరు పై తెలిపిన దస్తావేజులు కలిగిన కవరు దొరికినయెడల నాకు గాని నా క్లయింటుకు గాని తెచ్చి ఇచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయో గించి ఎవరైనా ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపినను నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యలు అగుదురు.

మంత్రి సాయి ప్రవీణ్‌కుమార్, అడ్వకేట్,
సంగడిగుంట, మంత్రివారి వీధి, గుంటూరు. సెల్: 8019787611

విశాలాంధ్ర

వృద్ధులకు చీరెలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ సహా గ్రామీణ మండలంలో పలు చోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నవ సమారిటన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగోలు బుల్లయ్య ఆధ్వర్యంలో సంఘస్థుల్లో దాదాపు 500 మంది నిరుపేద వృద్ధులు, మహిళలకు చీరెలు, దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. కేసానపల్లిలోని క్రీస్తు లూథరన్ చర్చి పాస్టర్ జీవన్ ప్రసన్నకుమార్ దైవ సందేశం వినిపించారు. డెలిగేట్స్ వినుకొండ బాబు, శ్రీపతి కాశయ్య, మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నాగెండ్ల సుమతీ రత్నం మాట్లాడారు. నారాయణపురంలోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మండల శాఖ అధ్యక్షుడు పాముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదాల పరిష్కారానికే రెవెన్యూ సభలు

విశాలాంధ్ర-దాచేపల్లి : భూ వివాదాల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కుటుంబరావు చెప్పారు. మంగళవారం పెదగార్లపా డులో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. రెవెన్యూ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గీతాంజలిలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక గీతాంజలి స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల వ్యవస్థాపకులు వై.శేషగిరి రావు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు అందించారు. కారణజన్ముడైన క్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామని, ప్రతి ఒక్క విద్యార్థి క్షమా దయ వంటి వాటిని అలవర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులు పలు క్రిస్మస్ గీతాలను ఆలపించి, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ వై.లక్ష్మణ కిషోర్, ప్రిన్సిపల్ టి.కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు జీవీ క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - వినుకొండ : సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి, సమభావనలను నింపుకోవాలని, క్రిస్మస్ పర్వదినం సందేశం కూడా అదే అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. క్రిస్మస్ సందర్భంగా వినుకొండ, రాష్ట్ర ప్రజలందరికీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌పై ఆశలతో, కొత్త సంకల్పాలతో రానున్న కొత్త ఏడాదిని స్వాగతించాలని కోరారు. మంగళవారం ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. మనమంతా ఒక కుటుంబం అనే భావనతో శాంతి, సామరస్యాలతో కలసి ఉండి, ఒకరి కొకరు సహాయ పడుతూ కలసి పురోగమించాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ అనేది ఇతరులకు సహాయం చేయడానికి ఆ భగవంతుడు ఇచ్చిన ఒక మంచి అవకాశం అని కూడా గుర్తు పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్న స్వర్ణాంధ్రప్రదేశ్ స్వప్నం నెరవేరాలంటే ఆర్థికంగా కలిమి, మానసికంగా ఆనందం, శారీరకంగా ఆరోగ్యం, అన్నీ మెండుగా ఉండాలని, ప్రజలందరికీ వాటిని ప్రసాదించమని ఈ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏసుని వేడుకుంటానని అన్నారు.

27న వైసీపీ పోరుబాట జయప్రదం చేయాలి: బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : ప్రజలను మోసంచేసి విద్యుత్ ఛార్జీలు పెంచిన కూటమి ప్రభుత్వంపై పోరుబాటకు సిద్ధం కావాలని వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. కరెంట్ ఛార్జీల బాదుడు పై వినుకొండలో ఈ నెల 27న వైసీపీ పోరుబాట చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బొల్లా పిలుపునిచ్చారు.

క్రీస్తు బోధనలు మార్గదర్శకం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశమని, ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని అని క్రీస్తు బోధనలు, ఆయన ఆచరించిన విధానం బట్టి మానవాళికి తెలుస్తుందన్నారు. క్రైస్తవులకు కూటమి ప్రభుత్వంలోనే అన్ని విధాలుగా మేలు జరుగుతోందని వెల్లడించారు.

వికాస్ స్కూల్‌లో ఆకట్టుకున్న వికసిత్ భారత్ మహోత్సవ్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణంలోని సుబ్బయ్యతోటలో ఉన్న వికాస్ స్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ మహోత్సవ్ ప్రదర్శన ఆకట్టుకుంది. నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు విజ్ఞానాన్ని పంచేవిగా ఉన్నాయి. నర్సరీ విద్యార్థులు ప్రదర్శించిన పండ్ల ప్రాముఖ్యత ఎల్‌కేజీ విద్యార్థులు రూపొందించిన రుతువులు, జంతువుల ప్రాముఖ్యత, యూకేజీ విద్యార్థుల సంఘ సహాయకులు, ఒకటో తరగతి విద్యార్థుల జాతీయ నృత్యాలు, జాతీయ పతాకాలు అలరించాయి. రెండో తరగతి విద్యార్థులు ప్రదర్శించిన భారతీయ గృహాల నమూనాలు, మూడో తరగతి విద్యార్థులు ప్రదర్శించిన క్రీడల ప్రాముఖ్యత, నాల్గో తరగతి విద్యార్థుల వ్యవసాయ ప్రాముఖ్యత, ఐదో తరగతి విద్యార్థుల ఔషధ మొక్కలు, సాంకేతిక విజ్ఞానం చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు దండా పవన్ కుమార్, దండా రోజా, ప్రిన్సిపాల్ ఎస్.కల్పన పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లా కేంద్రమైన నరసరావుపేట మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని, ప్రభుత్వం నుంచి వారికి రావలసిన అన్ని సౌకర్యాలను చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆదేశించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, వర్షాకాలంలో ఇళ్లపై వేసుకునే పట్టాలను మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కమిషనర్ జస్వంత్ రావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 15 శాతం పీఎఫ్ అందజేస్తున్నామన్నారు. కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

దైవజనులందరూ ప్రభువైన ఏసుక్రీస్తు కరుణా కటాక్షాలతో.. ఆయురారోగ్యాలు..సుఖ సంతోషాలతో ఉండాలని, నియోజకవర్గంలోని క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. దైవజనులందరూ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ వేడుకలను జరుపుకోవాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

గీతమ్స్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ. క్రిస్మస్ పండుగను క్రీస్తు పండుగ రోజు అని కూడా అంటారు. క్రిస్మస్ పండుగను ప్రేమ మరియు కరుణకు ప్రతీకగా భావిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

లూథరన్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ముటుకూరు ఆంధ్ర ఇవాంజలికల్ లూథరన్ చర్చిలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫాదర్ కె.ఏసుదానం సందేశమిచ్చారు. అనంతరం చిన్నారులు వేషధారణ, క్రిస్మస్ పాటలు అందరిని అలరించాయి. ఫాదర్ మాట్లాడుతూ మానవాళి జీవనానికి క్రీస్తు బోధించి అనుసరించిన దయ, శాంతి, మార్గం అనుసరణీయమ న్నారు. విద్యుత్ దీపాలతో చర్చిని సుందరంగా అలంకరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చర్చి డెలిగేటు, పీసీసీ మెంబర్స్, సంఘ పెద్దలు, యవ్వనస్తులు, స్త్రీల సమాజం, సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మాచర్ల మ్యాక్సివిజన్ కంటి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-11 విద్యార్థులకు కంటి తనిఖీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఒక కుటుంబంలో నలుగురు సభ్యుల వరకు ఉచిత సంప్రదింపులు 10 శాతం ఆప్టికల్స్‌పై తగ్గింపు ప్రత్యేక హక్కు కార్డును విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.వేణు, అధ్యాపకులు ఆర్‌వీఎస్ ప్రసాద్, ఎం.వాహిని, హస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముటుకూరులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-దుర్గి : రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ కోరారు. మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల నుంచి 13 అర్జీలు వచ్చాయని, అవి 9 భూమి సర్వే కొలతలు కోసం, 2 ఆర్ఓఆర్ మ్యూటేషన్, 1 రీప్లేస్‌మెంట్ పాసుబుక్, 1 డీకే పట్టా కోసం అర్జీలు అందజేసినట్లు ఆయన తెలిపారు. వీఆర్ఓ సునీత, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి: కమిషనర్

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో పారిశుధ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఇండోర్ సిటీలాగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటమన్నది పారిశుధ్య కార్మికులు ఉదయం మొదలుకొని నిత్యం శ్రమదానం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల భాగస్వామ్యం కూడా తోడవ్వాలని కోరుతూ పట్టణం లోని ముఖ్య రహదారుల స్వీపింగ్‌ను కమిషనర్ పరిశీలించారు. తదుపరి పారిశుధ్య సెక్రెటరీలకు మేస్త్రీలకు, పారిశుధ్య కార్మికులకు రాబోతున్న క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి, గణతంత్ర దినోత్సవం మొదలగు ప్రజా పండుగలకు పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ప్రార్ధన స్థలాల యందు ప్రత్యేకంగా పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలని పట్టణ పారిశుధ్యం మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-మాచర్ల : క్రీస్తు ప్రవచనాలు సర్వ మానవాళికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ వై.రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకకు ఆయన హాజరయ్యారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తమ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి మనిషి తోటి వారి పట్ల స్నేహభావంతో ఉండాలన్నారు.

అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాగిడి బాబు, పుల్లారెడ్డి, నాగరాజు, కొండలు, కొమ్ము కోటేశ్వరరావు, జయరాజ్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : కంది పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వనరుల కేంద్రం(డీఆర్సీ) పల్నాడు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్(డీడీఏ) ఎం.శివకుమారి, ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ తెలిపారు. మండలంలోని తల్లర్లపల్లి, ములకలూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కంది, వరి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేసి, రైతులతో సమావేశం నిర్వహించారు. డీడీఏ మాట్లాడుతూ రైతు సోదరులు పురుగు ఉధృతిని గమనించుకుంటూ పంటకు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో

ఐ.పి.నెం: 49/2024

బిట్వీన్ :
పేర్ల వెంకటేశ్వర్లు. ...పిటీషనరు

మరియు

1)కొత్త శివయ్య@శివ, 2)తిక్కా అమరమ్మ, 3)బుడ్డపాకుల శ్రీరాములు, 4)సప్పవరపు ప్రభాకర్ రెడ్డి, 5)పేర్ల ముత్తయ్య,6)బోయిన గురవయ్య, 7)బోయిన సైదులు, 8)సప్పవరపు కుమారి, 9)సప్పవరపు మంగమ్మ,10)మల్లికార్జునరావు,11)పేర్ల లక్ష్మీ,12)కానాల పేరమ్మ,13)పేర్ల సోములు,14) యర్రంరెడ్డి కస్పాల్,15)నరమాల శ్రీను,16)కుక్కల కనకయ్య,17) బొల్లంపల్లి గోపి,18)గుజ్జల నాసరయ్య,19) అఫీషియల్ రిసీవర్, గుంటూరు.

....రెస్పాండెంట్స్

పై నెంబర్ ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికొరుచూ దాఖలుచేసిన పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొనవలసినదిగా కొరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.31-12-2024**నకు వాయిదావేసినారు. కావున వాయిదారోజు ఉ॥గం. **10-30ని.**లకు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవాలని ఉన్నది. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

బత్తుల బాబురావు, చల్లా తిరుమలేశ్వర రావు,
పిటీషనరు తరపు న్యాయవాదులు,
గురజాల, పల్నాడు జిల్లా,సెల్:8185823834

మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్‌కు ఊరట

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఏపి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా కమిటి ఆధ్వర్యంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలపై ఏఐటీయూసీ చేసిన పోరాటం విజయవంతమైంది. ఈ పోరాటానికి ముఖ్యపాత్ర వహించిన నగర ఏఐటీయూసీ కార్యదర్శి ఓ.ఎల్ రావు, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి టి. తాతయ్య లకు మెడికల్ వర్కర్స్ కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలపై రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, డిప్యూటీ లేబర్ కమిషనర్ మరియు మచిలీపట్నం జిల్లా మెడికల్ ఆఫీసర్ కలిసి కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ బకాయిలను కార్మికుల అకౌంట్లలో జమ చేశారు. మెడికల్ వర్కర్స్‌కు గత నాలుగు సంవత్సరాలుగా కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించని కారణంగా సమ్మెబాట పడతామని కార్మికులు సిద్ధపడ్డారు. ఈ విషయాన్ని వైద్యశాల సూపరింటెండెంట్ కలుగచేసికొని ఈఎస్ఐ, పిఎఫ్ లను వర్కర్లకు కట్టించారు. దీనివలన ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి రూ 70 వేలు వారి అకౌంట్లలో జమ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఫణీంద్ర, జన్ను లక్ష్మీ, సుధీర్ కుమార్, నాగమల్లేశ్వరరావు, కమల, దుర్గ, జ్యోతి,ఓ. నాగలక్ష్మీ,పి. వెంకటలక్ష్మీ, ఎస్.దుర్గ, ఎస్. నాగమణి, జోసెఫ్ పాల్ తదితరులు నాయకులు, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో
కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - బంటుమిల్లి : ఇన్విటేషనల్ నేషనల్ ఓపెన్ కరాటేలో స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ ,ద్వితీయ స్థానాలు సాధించడం ఆనందదాయకమని పాఠ శాల డైరెక్టర్ కొమ్మారెడ్డి మంగళవారం పత్రిక ముఖంగా తెలిపారు .కాకినాడ ,ఇంద్రపాలెం ఇన్ ,ద్రోణా బ్యాడ్మింటన్ అకాడమీ నందు ఈ నెల 22 వ తేదిన నిర్వహించిన విక్టోరియా షోటో కాక్ కరాటే అసోసియేషన్ ఇండియా వారిచే 3వ ఇన్విటేషనల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024 పోటీలు నిర్వహించారని కిషోర్ తెలిపారు . ఈ కరాటే పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 600 మంది విద్యార్థు లు పాల్గొన్నారు . కొమ్మారెడ్డి పాఠశాల విద్యార్థులు కెఎల్‌జిఎస్ హర్షిణిని ప్రథమ స్థానం ,ఎం సాయి వెంకట సూర్య , ద్వితీయ స్థానాలు సాధించారు. కోచ్ స్నానం వెంకటేశ్వరరావు ను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ,పాఠశాల కరస్పాండెంట్ కెఎస్‌విజి శోభ ,ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు ,విద్యార్థులు అభినందనలు తెలిపారు ...

పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ తిలక్ తనిఖీ

విశాలాంధ్ర-నందిగామ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపి తిలక్ అన్నారు మంగళవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ నందు వార్షిక తనిఖీల సందర్భంగా ఎసీపీ నందిగామ ఏబిజి తిలక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలన్నారు. పోలీసులు కక్షిదారుల నుండి తీసు కునేటప్పుడు ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వైవిఎల్ నాయుడు,ఎస్సై అభిమన్యు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాలు,దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం నిడుమోలు ఐసిబిజి ఎఫ్ సంస్థ గ్రామంలోని 110 ఎస్టీ (గిరిజన) కుటుంబాలకు నిత్యావసరాలు, దుప్పట్లు,టవల్స్‌ను ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ సేవలను అభినందించారు. ఆ సంస్థ ఉపాధ్యక్షురాలు చాట్లసుగుణాదేవసహాయం, ప్రధాన కార్యదర్శి చాట్లవెస్లీ ప్రసన్నకుమార్ ఫ్రాంక్ డేవిస్ పాఠశాల ప్రిన్సిపాల్ చాట్ల లలిత సోనియా, గ్రామ ప్రముఖులు వేమూరి రాజబాబు,జనసేన పామర్రు నియోజకవర్గ కన్వీనర్ తాడిశెట్టి నరేష్, స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే సదస్సుల లక్ష్యం : ఆర్డీవో

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రైతులు తమ భూములకు సంబంధించిన పలు సమస్యల శాశ్వత పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం అని తిరువూరు ఆర్డీవో మాధురి అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పలువురు రైతులు తమ భూములకు సంబంధించిన పాస్‌పుస్తకాలు, ఆన్‌లైన్ నమోదు, సబ్‌డివిజన్ ఏర్పాటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. తహశీల్దారు లక్ష్మీకల్యాణి, మండల ప్రత్యేకాధికారి సిఎస్.చక్రాణి, సర్పంచి నాగమణి, డిప్యూటీ తహశీల్దారు భాస్కర్, ఆర్ఐ సుజాత, సర్వేయర్ శంకర్రావు, దేవాదాయ, రిజిస్ట్రార్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయిపోటీలకు పూజిత ఎంపిక

విశాలాంధ్ర-కూచిపూడి: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన 68వస్కూల్ గేమ్స్.ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మొవ్వ మండలం పెడసనగల్లు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థిని మునిపల్లి పూజిత ప్రథమ స్థానం సాధించింది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు కాకర్ల శిరీష మంగళవారం విలేకర్ల తెలిపారు. అలాగే పదో తరగతి విద్యార్థి ఆరేపల్లి దుర్గారావు తృతీయ స్థానాన్ని సాధించారని తెలిపారు. పిడి బి.వి నాగశివను అభినందించారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు
ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

విశాలాంధ్ర - గుడివాడ : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర, సోదరిమనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏసు ప్రభువు బోధనలు శాంతి, ప్రేమ ప్రతి ఒక్కరిపై ఉంటాయన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మతసామరస్యాన్ని కాపాడుకుంటూ, పరిపాలన పారదర్శకంగా, ప్రజాస్వామికంగా సాగుతుందన్నారు.

అభిరుచిని దిక్సూచిగా ఎంచుకోవాలి

కృష్ణాజిల్లా మానవ కెరీర్ గైడెన్స్ చైర్మన్ ప్రొఫెసర్ సూదా వత్తులవిజయకుమార్

విశాలాంధ్ర-కూచిపూడి: ప్రతి విద్యార్థి తమ అభి రుచికి అనుగుణంగా సాధన చేసి అద్భుతంగా రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉమ్మడి కృష్ణాజిల్లా మానవ కెరీర్ గైడెన్స్ చైర్మన్ ప్రొఫెసర్ సూదా వత్తులవిజయకుమార్ సూచించారు. కూచిపూడి మానవతా శాఖ ఆధ్వర్యంలో శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉన్నతి విద్యా ఉపాధి అంశాలపై అవగాహన కల్పించారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, పారా మెడికల్, ఐటిఐ, చర్చ్ వెయిట్ కోర్సులకు సంబంధించిన సబ్జెక్టులు వాటి ప్రాముఖ్యతను ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియపరిచారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఒత్తిడిని బట్టి కాకుండాతమ అభిరుచిని బట్టి కోర్సు సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలని వివరిస్తూ అప్పుడే జీవితంలో రాణించగలరని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మానవతా సాగర్ అధ్యక్షుడు తాళ్లూరి కృష్ణమోహన్, మానవతా శాఖ చైర్మన్,పిటు శ్రీనివాసరావు, డైరెక్టర్లు పసుమర్తి శ్రీలక్ష్మి, పాగోలురమేష్ బాబు, ఉపాధ్యాయులు మేకా రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో 6,7,8,9 తరగతులలో మొదటి రెండు స్థానాలు సంపాదించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మెమొంటో పంపిణీ చేశారు.

ఎంఎస్‌ఎంఈ వృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో తన ఎం ఎస్ ఎం ఈ లోన్ పోర్ట్‌ఫోలియోలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2024 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీరామ్ ఫైనాన్స్‌కి చెందిన అన్ని ఎం ఎస్ ఎం ఈ నిర్వహణ ఆస్తుల విలువ 4,907.89 కోట్లుగా ఉండగా, తెలంగాణాలో ఆ విలువ 4,666.20 కోట్లుగా ఉంటోందన్నారు. సంస్థ పూర్తిస్థాయి వ్యాపారానికి సంబంధించిన మొత్తం ?2,430,42.55 కోట్లుగా ఉండగా, అందులో ఈ వాటా 13.29 శాతం వాటాగా ఉందన్నారు. భారతదేశం వ్యాప్తంగా 3,149 బ్రాంచీలతో విస్తారమైన నెట్‌వర్క్‌ను నిర్వహించడం ద్వారా విభిన్న ప్రాంతాల్లోని వినియోగదారులకు శ్రీరామ్ ఫైనాన్స్ సేవలు అందిస్తోందన్నారు . ఇందులో 423 బ్రాంచీలు పట్టణ ప్రాంతాల్లో ఉండగా, 1,043 బ్రాంచీలు పాక్షిక అర్బన్ ప్రాంతాల్లో, 1,683 బ్రాంచీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. కంపెనీ దార్శనికత గురించి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ కె శ్రీనివాస్ మాట్లాడుతూ, " ఎం ఎస్ ఎం ఈలకు సహాయక పర్యావరణ వ్యవస్థను నిర్మించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో వృద్ధిని పెంపొందించేందుకు శ్రీరామ్ ఫైనాన్స్ కట్టుబడి ఉందన్నారు. నైపుణ్యం కలిగిన కార్మికులను అభివృద్ధి చేయడం, క్రెడిట్ పూచీకత్తు ప్రక్రియలు మెరుగుపరచడం కొత్త మార్కెట్ అవకాశాలు సాధించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో వృద్ధిని వేగవంతం చేయాలని శ్రీరామ్ ఫైనాన్స్ యోచిస్తోందన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - చల్లపల్లి: క్రిస్మస్ పండుగను పురస్కరించు కొని మండల పరిధిలోని పలు చర్చిలు సుందరంగా ముస్తాబ య్యాయి. విద్యుద్దీపాలతో చర్చిల ను అలంకరించారు. సాలిపేటలోని ఆర్సీఎం చర్చి, చల్లపల్లి, పురిటిగడ్డ, నిమ్మగడ్డ, తదితర గ్రామాల్లో చర్చిలను ప్రత్యేక ప్రార్ధనల నిమిత్తం ఏర్పాట్లు చేశారు. పురిటిగడ్డ లోని ఐవీఎం హెూమ్ లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రీస్తు జనన దృశ్యాన్ని సుందరంగా ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా క్రీస్తు జననం నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఐవీఎం డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్, రోజా, సోఫీ,విజయ పాల్గొన్నారు.

ప్రతిభావంతుల ప్రగతికి ఉపకార వేతనాలు

విశాలాంధ్ర -పెనమలూరు: ప్రతిభావంతుల ప్రగతికి ఉపకారవేతనాలు అవసరమనే నిర్వాహకుల తలంపు ఎంతో మందికి మంచి చేసిందని ముఖ్యఅతిథులు అన్నారు. కానూరు పివిపి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల నందు నార్త్ సౌత్ ఫౌండేషన్ నేతృత్వంలో వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను మంగళవారం అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధి సూరపనేని వెంకటరత్నం నేతృత్వంలో 124 మందికి రూ 31 లక్షలు విలువైన చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ కె శివాజీ బాబు, డా పి వెంకట సతీశ్ కుమార్, అతిథులుగా డా అచ్యుత బాబు, డా కె చంద్రశేఖర్ అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

CHANGE OF NAME

I, **SHEK RIHANA** (Old Name), W/o. **Rehaman**, Resident of D.No. 11-4-65, Haddu Saheb Street, Islampet, Vijayawada, NTR District, A.P. - 520001. I have changed my name as **SHAIK REHANA SULTANA** (New Name) W/o. **Rehaman**. Hereafter my name is known as **SHAIK REHANA SULTANA** (New Name) W/o. **Rehaman**.

వినియోగదారుల హక్కులు,చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు వినియోగ దారుడని, వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి పౌరుడు చట్టాలను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచే అవగాహన సదస్సులు నిర్వహించి వినియోగదారుల హక్కులను తెలియ చేస్తున్నట్లు చెప్పారు. పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ బాక్స్‌ల్లోని తినుబండారాలు, రోడ్లపై బండ్ల వద్ద తయారయ్యే కలుషిత ఆహార పదార్థాలతో కేన్సర్ వంటి రోగాలు వచ్చే అవకాశం ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇటీవల సైబర్ క్రైమ్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ-కామర్స్ మోసాలకు గురికాకుండా వినియోగదారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం జాతీ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కళాశాల, పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలకు జాయింట్ కలెక్టర్ నగదుతో పాటు ధృవీకరణ పత్రాలను అందచేశారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగించే గోడపత్రికలను, మేలుకొలుపు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శఖల ప్రదర్శన స్టాళ్లను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి వి. పార్వతి, గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ టి. రాజేంద్రప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ గోపాలకృష్ణ, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రతినిధి వేము కోటేశ్వరరావు, విద్యార్థులు, వాలంటరీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - ఘంటసాల: పార్లమెంట్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం ను నిరసిస్తూ మంగళవారం ఘంటసాల సత్రం సెంటర్లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మెడంకి వెంకటేశ్వరరావు, కంచర్ల నాగరాజు, బలె రమేష్, పెడిగే ఆదాం, లైలేశ్వరరావు పాల్గొన్నారు.

చలానాలను తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: గతంలో వాహనాలపై నమోదైన కేసులకు చలానాలను తక్షణమే కట్టాలని ఎస్సై బోనగిరి రాజు హెచ్చరించారు. వాహనాల పై పెండింగ్ లో ఉన్న చలానా లు ఫోన్ ద్వారా గాని మీసేవ ద్వారా గాని కట్టుకునే అవకాశం ఉందని కనుక వెంటనే చలనాలు చెల్లించాలని వాహనదారులకు ఎస్సై రాజు తెలిపారు. మండల కేంద్రమైన కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులకు పోలీసు వారి తనిఖీల్లో చలానాలు పెండింగ్ ఉన్నట్లయితే వాహనాలను తప్పని సరిగా సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ఎస్సై బోనగిరి రాజు పోలీస్ సిబ్బంది ఎస్ బి అధికారి వినయ్ తుల్లా పాల్గొన్నారు.

రైతు అర్జీ తిరస్కరణ

విశాలాంధ్ర-గన్నవరం: రైతు అర్జను తిరస్కరించిన ఎమ్మార్వో శివయ్య. మంగళవారం గన్నవరం మండలం బి బిగుడెంలో రైతు సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా రైతు గొంది శోభనాచలపతిరావు నాకు 79 సెంట్లు భూమి ఉండగా అందులో 73 సెంట్లు అమ్మగా నాకు ఆరు సెంట్లు భూమి ఉన్నదని అడంగల్ ఆరు సెంట్లు అధికారులు ఉండట్లుగా చూపించారని అన్నారు దయచేసి నాకు ఆరు సెంట్లు కొలిచి ఇప్పించవలసిందిగా ఎమ్మార్వో అని కోరుతున్నారని రైతు ప్రాధేయపడగా ఎమ్మార్వో సదరు సర్వేలను పిలిచి వాళ్లు వాగు పోరంబోకు అని ఆరు సెంట్లు లేదని చెప్పగా మరి నాకు అడంగల్ లో ఆరు సెంట్లు ఉండట్లుఎలా చూపించారు నాకు 6 సెంట్లు చూపించండి అని నిలదీశాడు మా వాళ్ళు ఎక్కిస్తారు తీసేస్తారు అందులో నీ భూముందని ఎలా తెలుస్తుంది అది పోరంబాకులో ఉంది నువ్వు కొలిపించి చెప్తాను అంటే ఎందుకు పదే పదే అడుగుతున్నావ్ అని ఎమ్మార్వో ఆగ్రహించారు అతనికి రైతుకి అర్జీ విచేయండి అంటూ క్రింద అధికారులను ఆదేశించారు. రైతు నిరుత్సాహంగా ఇంటికి బయలు వెళ్ళాడు ఎమ్మార్వో ఆగ్రహాన్ని రైతులు చూస్తూ నోరు వెళ్ళబెట్టారు ఈ కార్యక్రమం లో బోయపాటి బుల్లియ్య, బోయపాటి బసవపూర్ణయ్య రైతులు పాల్గొన్నారు.

శిధిలావస్థలో రక్షిత మంచినీటి ట్యాంకు

విశాలాంధ్ర -పమిడిముక్కల : గ్రామంలో శిధిలావస్థకు చేరిన రక్షిత మంచినీటి ట్యాంకు నుంచి సరఫరా అవుతున్న నీటిలో నాచు, వ్యర్థాలతో కలుషితంగా ఉంటున్నాయని శుద్ధి చేసిన నీటిని సరఫరా చెయ్యాలని ధూళిపూడిపాలెం ప్రజలు కోరుతున్నారు.మేడూరు శివారు గ్రామాలైన ధూళిపూడిపాలెం,ముదిరాజుపాలెం ప్రజలకు తాగునీరు నిమిత్తం సుమారు పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంకు పట్టుమని పదేళ్లు కాకుండానే మెట్లు శిధిలమై ట్యాంకు కూడ దెబ్బతిందని శుభ్ర పరుచుటకు అవకాశం లేకుండా మెట్లు విరిగి పోయాయి. మోటరు చెడిపోతే నిధులు లేకపోవడం తో మరమ్మతులకు నెలలు తరబడి నోచుకోలేదు.ట్యాంకు పదిహేను వేల లీటర్ల నీటి సామర్థ్యం ఉన్నా నీరు లీకు కావడంతో అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి.అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని సదరు గ్రామస్తులు కోరుతున్నారు.

హైందవ శంఖారావానికి తరలిరండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వచ్చే నెల 5వ తేదీన విజయవాడ సమీపంలోని గన్నవరం విమానాశ్రయం వద్ద గల కేసరపల్లి గ్రామములో జరుగబోయే హైందవ శంఖారావం మహాసభకు రాజకీయ పార్టీల, కులాలకు అతీతంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి హిందూ బంధువులు అంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణ పిలుపు నిచ్చారు.మంగళవారం గాంధీనగరలోని ప్రెస్‌క్లబ్‌లో శంఖారావం పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయ స్వయంప్రతిపత్తి కోసం మద్దతు తెలుపాలని కోరారు. మతస్థుల ఆలయాలు మాత్రం స్వయంప్రతిపత్తి కలిగి ఉన్నాయి కాని దేశంలో మెజారిటీ ఉన్న హిందువుల దేవాలయాలు మాత్రం ప్రభుత్వ ఆదీనంలో ఉండి, దేవాలయాలను పరిరక్షించకుండా దర్శనం టికెట్ల నుండి ప్రసాదం టికెట్ల వరకు ఆదాయమే లక్ష్యంగా పెట్టుకొని,దండుకుంటున్న ప్రభుత్వాలను ప్రతి హిందువు ప్రశ్నించి,హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించే వరకు ప్రతి హిందువు ముందుండి పోరాడాలని సనాతన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాల వెంకటేశ్వర్లు, కనకపర్తి రాంప్రసాద్ పాల్గొన్నారు.

పుల్లయ్యకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి ప్రధాన పాత్ర కార్యకర్తలు అనేక రకాలుగా కష్టనష్టాలు ఎదుర్కొన్నారని అటువంటి కార్యకర్తలు,నాయకులను గుర్తించి చంద్రబాబు తగిన ప్రాధాన్యత కల్పిస్తేనే భవిష్యత్తులో పార్టీకి అండగా ఉంటారని అటువంటి వారిలో పిండ్రాల పుల్లయ్యకు నామినేటెడ్ పోస్టుకు ఇవ్వాలి అని టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు జటావతు రామారావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం గాంధీ నగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ స్థాపించిన నాటినుండి ఎన్టీఆర్ మీద అభిమానంతో నేటి వరకు పార్టీలో కొనసాగుతూ చంద్రబాబు చేస్తున్న రాష్ట్ర అభివృద్ధికి జేజేలు పలుకుతూ పార్టీలో కొనసాగుతున్న వ్యక్తి పుల్లయ్య అన్నారు. మంత్రి లోకేష్‌ను పుల్లయ్య కలిసినప్పుడు తప్పకుండా ఈసారి న్యాయం చేస్తామని హామీ కుడా ఇచ్చారని దానిని నిలుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకుమారి, మురళీ కృష్ణారావు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయం

విశాలాంధ్ర -పమిడిముక్కల: క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయని, అంతరాలు లేని సమాజ నిర్మాణమే ఏసుక్రీస్తు భావనని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు.సోమవారం రాత్రి గోపువానిపాలెం లో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు చెప్పిన శాంతి ప్రేమ దయ కరుణ తో ప్రతి ఒక్కరూ ప్రయాణం చేయాలని అన్నారు.మన మందరం క్రీస్తు సేవకులం కాని నేను మీ అందరి సేవకుడిని అన్నారు పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. దైవ సహాయకులు సేవకులు జనసేన నాయకులు తాడిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని ఘంటసాల పాలెం మండల పరిషత ప్రాథమిక పాఠశాల కు పాఠశాలలో చదువుతున్న గౌరుముచ్చు. కార్తికేయ, పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు గారుముచ్చు శివ నాగరాజు, గీతభవాని దంపతులు రూ 15 వేల విలువైన వాటర్ ప్యూరి ఫైయరెను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్ శివశంకరరావు, పాఠశాల ఉపాధ్యాయులు రావి. రాజశేఖర్, కె. శ్రీహరి పాల్గొన్నారు.

ఉల్లాసభరితంగా ప్రణవి చిత్ర గానం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రణవి మ్యూజికల్ అకాడమీ 6వ వార్షికోత్సవం కౌతా పూర్ణానందం, హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికలపై జరుగుతున్న చిత్ర గీతాల వారోత్సవంలో మూడవరోజు మంగళవారం సా యంత్రం చిత్రగీతాల గానం మనసులను ఉల్లాసపరుస్తూ సా గింది. ప్రణవి వ్యవస్థాపక అధ్యక్షుడు కారుమంచి రాజు పర్యవేక్షించారు. ముఖ్య అతిథులుగా చీదెళ్ల నాగేశ్వరరావు, డేవిడ్ రాజు లు పాల్గొని కళాకారులను అభినందించారు.

ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈవీఎంల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపర్చే గోదామును మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు చేపట్టిన ఏర్పాట్లు, సీసీ టీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో ఆయన సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పటిష్ట పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

సంజా ఉత్సవ్ ఎస్‌హెచ్‌జి మేళా పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో సంజా ఉత్సవ్ ఎస్‌హెచ్‌జి మేళ 2024 పోస్టర్‌ను అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అధికారులతో కలిసి లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు డిసెంబర్ 26 నుండి 30 వరకు ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పటమటలోని మేరీస్ స్టెల్లా కాలేజ్ ఇండోర్ స్టేడియంలో ప్రదర్శించటమే కాకుండా అమ్మకానికి ఉంచినట్లు తెలిపారు. ఈ నెలలో 100కుపైగా చేనేత, స్వదేశీ ఉత్పత్తుల స్టాల్ ఉండబోతున్నాయని, కేవలం ప్రదర్శన, అమ్మకాలు కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, కిడ్స్ ప్లే, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుసిడి పీఓ వెంకటనారాయణ, టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌లు ఫణికుమార్, సుజాత, రవిశంకర్, సీఓ శ్రీనివాస్, ఎంఐ ఎస్.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సాగు రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

విశాలాంధ్ర-అవనిగడ్డ: సాగు రంగానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మంగళవారం పెనమలూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ నూతన చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. నూతన పీసీ చైర్మన్ వెంకటేశ్వరరావుకు బోడె ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ప్రాజెక్టు పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో దేవనబోయిన కేశవ నారాయణ పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్న ఏకసభ్య కమిషన్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఈ నెల 28వ తేదీన ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ జిల్లాలో పర్యటించ నున్నదని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలతో పాటు నూజివీడు, కైకలూరు మండలాలకు చెందిన ప్రజలు, వ్యక్తులు, సంస్థలు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకుల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులు, వినతులు స్వీకరణ జరుగుతుంది. ప్రజాభిప్రాయం సేకరించనున్న విశ్రాంత ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నిర్వహిస్తారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూల్ కులాల ఉప-వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జిల్లాలో పర్యటించనున్నదని, మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నుందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. షెడ్యూల్ కులాలలోని ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై సంబంధిత పూర్వపు జిల్లా, జిల్లా నుండి నూతనంగా ఏర్పడిన జిల్లాలకు సంబంధించిన వ్యక్తులు, సంస్థల నుండి కమిషన్ నేరుగా మెమోరాండం, స్వీకరించడం జరుగుతుందన్నారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, నూజివీడు, కైకలూరు మండలాలకు చెందిన ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారని అన్నారు. కమిషన్ కు నేరుగా సమర్పించలేనివారు గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం, విజయవాడలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ వారి కార్యాలయంలో మెమోరాండం ఇవ్వవచ్చని అన్నారు. 2025 జనవరి 9వ తేదీ వరకు తమ విజ్ఞప్తులను సమర్పించుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ ఒక ప్రకటన లో తెలిపారు.

సీపీఐ ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నరసరావుపేట : సీపీఐ శత వసంతాల సందర్భంగా ఈ నెల 26వ తేదీన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో నిర్వహించే భారీ ర్యాలీలో సీపీఐ, ట్రేడ్ యూనియన్ల నాయకులు, కార్మికులు, విద్యార్థి సంఘాలు, రైతులు, మహిళా సమైక్య సభ్యులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాసా రాంబాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి డిసెంబర్ 26వ తేదీన 100వ సంవత్సరంలోకి అడుగు తున్న సందర్భంగా వాడవాడలా ఘనంగా జెండాలు ఎగరేయాలని అన్నారు. భారతదేశంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని అన్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్లో జరిగిన పోరాటాలు, తెలంగాణలో జరిగిన భూమి కోసం, భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటాలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోరన్నారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపైన సీపీఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, నాయకులు ఎన్‌కే చిన్న జాను సైదా పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల పార్టీకి వందేళ్లు

విశాలాంధ్ర-మంగళగిరి : పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేస్తున్న ప్రజా ఉద్యమాల భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 26వ తేదీన వందేళ్లు పూర్తి చేసుకుంటున్నా ఘన చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య కొనియాడారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయంలో తిరుపతయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల పార్టీ ఈ నెల 26వ తేదీన వందేళ్లు పూర్తి చేసుకుంటుందని ఆయన అన్నారు. ప్రజల కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ ఎన్నో విజయాలు సాధించిందని ఆయన తెలిపారు. కార్మిక, కర్షక, రైతుల కోసం, పేద ప్రజల కోసం ఎన్నో భూ పోరాటాలు చేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నివాసం కోసం భూములు లెక్కించిన ఘనత సీపీఐకే దక్కుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఎర్రజెండా అంటే పేదల పక్షాన పోరాడే ఎర్ర జెండా అని ప్రజలు ఏ కష్టం వచ్చినా ఎర్రజెండా అండగా నిలబడుతుందని ఆయన అన్నారు. కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి హక్కులను సాధించిందని ఆయన తెలిపారు. దేశ స్వాతంత్ర్యంలో పాల్గొని సుదీర్ఘ పోరాటం చేసి స్వాతంత్ర్యం రావడంలో కీలకపాత్ర పోషించిన పార్టీయే భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా నిరంతరం ముందుండి అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ పోరా డుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని తిరుపతయ్య తెలిపారు. ఈ నెల 26వ తేదీన శత వసంత ఉత్సవాలను సాయంత్రం సీపీఐ కార్యాలయం వద్ద జరుగు శత వసంత ఉత్సవాల సభను భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎరుపెక్కిన దాచేపల్లి, నారాయణపురం

విశాలాంధ్ర-దాచేపల్లి : భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న ఎర్ర జెండా స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధమైంది. అందులో నుంచి వచ్చిన ఉద్యమాలు, పోరాటాలతోనే ప్రభుత్వాలపై పోరాడి ఎన్నో విజయాలను మన దేశానికి అందించిన ఘనత ఎర్ర జెండాకు దక్కింది. దీని పోరాట పటిమతోనే దాచేపల్లికి ఉద్యమాలు, పౌరుషాల పురిటిగడ్డగా పేరొచ్చింది. ప్రజా పోరాటాలకు ఇక్కడ కొదవలేదు. ఎదురొడ్డి పోరాడి సాధించుకునే సత్తా ఇక్కడి నాయకత్వానికి ఆది నుంచే ఉంది. 1950 ప్రాంతంలో కార్మిక, కర్షక రాజ్యం కోసం పోరాడిన ఎంతో మంది ప్రభుత్వ తుపాకీ గుండ్లకు అశువులుబాశారు. వారందరి గుర్తుగా 1958లో నారాయణపురం కూడలి ప్రాంతంలో అమరవీరుల స్థూపాన్ని నిర్మించారు. గురువారం జరిగే స్వర్ణోత్సవ వేడుకలకు ఈ స్థూపంతో పాటు నగర పంచాయతీ సహా గ్రామీణ మండలంలో పార్టీ కార్యాలయాలన్నీ విద్యుద్దీపాలతోను, బ్యానర్లు, స్వాగత తోరణాలతో ముస్తాబయాయ్యాయి. దాంతో దాచేపల్లి, నారాయణపురం ప్రధాన రహదారులన్నీ ఎరుపెక్కాయి. గురువారం జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు హాజరవుతారు. ఏర్పాట్లను స్థానిక నేతలు షేక్ హుస్సేన్, కొమెర వెంకట్రావు, రమణా రెడ్డి, వెంకటరెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, కుల సత్యనారాయణ, స్వాతి పర్యవేక్షించారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కె. చంద్రశేఖరరావు హాజరై గ్రామస్థులనుద్దేశించి మాట్లాడుతూ ల్యాండ్ సీలింగ్ కేసులకు సంబంధించిన అర్జీల పరిష్కారంలో తగు జాగ్రత్త లు తీసుకోవాలని, గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి 8వ తేదీ వరకు గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. తహసీల్దారు మస్తాన్, నోడల్ అధికారి విజయవర్ధన్ రావు, ఆర్ఐలు, సర్వేయర్, విఆర్ఓలు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలు సహించేది లేదు

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-అవనిగడ్డ: పులిగడ్డ ఆక్విడెక్ట్ పరిధిలో ఇసుక తవ్వకాలను సహించబోనని అలా జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్. మంగళవారం మండలం పులిగడ్డ ఆక్విడెక్టు పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. వాల్టా చట్టం ప్రకారం సాగునీటి కట్టడాలకు 500 మీటర్ల లోపు ఇసుక తవ్వకాలు జరపరాదని నిబంధనలు ఉంటే 100 మీటర్లలో తవ్వకాలు జరుగుతుంటే చూస్తూ కూర్చోవడం, చర్యలు చేపట్టకపోవడం పట్ల అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతుంటే చర్యలు చేపట్టకపోవడమేమిటని నిలదీశారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చర్యలు ఆదేశించారు. నిధుల్లో జరిగే తవ్వకాల వ్యవహారాలకు సంబంధించిన శాఖల అధికారులు శ్రద్ధ, బాధ్యతలతో మెలగాలని స్పష్టం చేశారు. దివిసీమలోని మూడు మండలాలకు సాగు, త్రాగునీరు అందించే ఆక్విడెక్ట్ పరిరక్షణ కోసం ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు జరుగకూడదని గత వైసీపీ ప్రభుత్వంలో తాము పోరాటం చేశామన్నారు. ఆక్విడెక్ట్ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఇటీవల రూ.కోటికి పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు అందరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, ఎస్ఐ కే.శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ శతవార్షికోత్సవం విజయవంతం చేయండి

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా శాతం వార్షికోత్సవం జరుపుకుంటుందని జగ్గయ్యపేట సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మిక, కర్షక,రైతాంగాల పోరాటాలపై భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ) అహర్నిశలు దేశ వ్యాప్తంగా కృషి చేస్తూనే ఉందని వారు అన్నారు. అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి సీపీఐ శాసనసభ్యులుగా కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శాసనసభ లో ప్రధాన పాత్ర పోషించారని,జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధిలో ప్రత్యేక కృషి,రైతాంగం సాగునీరు కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ కార్యాలయాలను మరియు పలు ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి జగ్గయ్యపేట కి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని వారు తెలియజేశారు. ఇంత చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) వంద సంవత్సరాలలో ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ ప్రజల హక్కులను కాపాడుతూ చరిత్రను సృష్టించింది. ప్రజా పోరాటాలలో ఎన్నో అనుభవాలను గడించిన సిపిఐ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గంలో 26/12/2024 వ తేది ఉదయం 9.30 నిమిషాలకు జగ్గయ్యపేట పట్టణంలోని డిపో వద్ద గల పిల్లల మర్రి వెంకటేశ్వర్లు భవన్‌లో శతవార్షి కోత్సవం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ శత వార్షికోత్సవంలో జగ్గయ్యపేట నియోజకవర్గం,పట్టణంలో గల పార్టీ సభ్యులు,సానుభూతి పరులు,పార్టీ అభిమానులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర -పెనమలూరు: అనారోగ్యంలో ప్రజలకు చేయూత ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పోరంకి కార్యాలయంలో ఎమ్మెల్యే అనారోగ్య బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం అందజేశారు. పెనమలూరు మండలం గంగూరు గ్రామానికి చెందిన మోతీ బేగంకు రూ. 39,500, ఉయ్యూరు టౌన్ కి చెందిన గోలి చంద్ర నాగమణికి రూ. 95,837, పి. సుజనికి రూ. 23,500, గరబని శంకరరావుకు రూ. 45,000, తొండమల్లి హేశ్వితకు (ఎల్వోసి) రూ 10,00,000, తాడిగడప మున్సిపాలిటీ తాడిగడప గ్రామానికి చెందిన తలశిల గోపాలరావుకి రూ. 61,572, కంకిపాడు గ్రామానికి చెందిన నిదానం రంగారావుకి (ఎల్వోసి) రూ 85,000 చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాదారులు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సురక్షితంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని త్రీ ట్రాఫిక్ సీఐ కీషోర్‌బాబు అన్నారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ, రాజశేఖరబాబు ఆదేశాల మేరకు మంగళవారం త్రీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ ధరించడం, పెండింగ్ చలానాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కిషోర్‌బాబు మాట్లాడుతూ నేటీ సమాజంలో హెల్మెట్ వాడకపోవడం వల్ల అనేక మంది రోడ్డు ప్రమాదాలకు గురువుతూ కుటుంబాలకు దూరమవుతున్నారని చెప్పారు. హెల్మెట్ వాడిన వారికి ఎలాంటి దెబ్బలు తగలకుండా రక్షణగా ఉంటుందని తెలిపారు. ద్విచక్రవాహనాదారులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాటు, హెల్మెట్ తప్పకుండా ధరించాలని చెప్పారు. నో హెల్మెట్...నో రైడ్ అంటూ ప్లేకార్డ్ పట్టుకుని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో త్రీ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ విద్యాధరపురంలోని భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాది జంగం సాయి రాజు హాజరయ్యారు. కేక్ కట్ చేసి పిల్లలకి సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఓర్పు సహనం ప్రేమతో సేవలందిస్తున్న సిబ్బందిని కొనియాడారు. అనంతరం బహుమతులు అందజేశారు. భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపల్ జె.సునీత, వైస్ ప్రిన్సిపల్ జె. యువరాజ్ సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నందు ప్రతి పండుగను వేడుకను నిర్వహిస్తున్నామని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తున్నారు ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వారికి అవసరమైన స్పీచ్ తెరపి ఫిజియోథెరపీ ఆక్యుపేషన్ తెరపి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు భవానిపురంలో ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు లో ఉన్న స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సేవలను ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులు వినియోగించుకోవాలని కోరారు. వివరాల కోసం ఫోన్ నెంబర్ 9985951397 నెంబరును సంప్రదించాలని కోరారు కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థినీ విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణ ధరించారు కార్యక్రమంలో సెంటర్ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫ్యాషన్‌వీక్‌లో అమ్రిత సాయి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విజయవాడలో నిర్వహించిన ఫ్యాషన్‌వీక్‌లో అవార్డు కైవసం చేసుకుందని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ కె. రామ మోహనరావు తెలిపారు. ఇటీవల విజయవాడ లో మోడల్ ఆఫ్ ది ఇయర్ రన్‌వే ఫ్యాషన్ వీక్ ఘనంగా జరిగింది. స్వర్ణ కన్వెన్షన్ లో జరిగిన ఈ కార్యక్రమం లో రన్ వే ఫ్యాషన్ వీక్ విభాగంలో ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల నుండి మొత్తం 25 మంది విద్యార్థులు పోటీ పడగా అమ్రిత సాయి విద్యార్థిని బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈవీటి విభాగానికి చెందిన సులోచన రాణి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ కె.రామ మోహనరావు తెలిపారు. ప్రిన్సిపాల్ యం.శశిధర్ మాట్లాడుతూ ఇటువంటి కారక్రమాల ద్వారా విద్యార్థులకు పోటీతత్వం మరియు సృజనాత్మకత వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థిని సులోచన రాణి ని అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి,అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి మరియు అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి నిలువెత్తు నిదర్శనం క్రీస్తు జీవితమని, ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ శాంతి మర్గాన్ని అనుసరించడమే అసలైన క్రిస్మస్ అన్నారు. ఈ పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాలు సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రైస్తవ తత్వమని, ప్రతి ఒక్కరూ ప్రేమతత్వాన్ని పెంపొందించుకోవాలని, ఆర్శ్య, ద్వేషాలను వదిలి అందరూ సంతోషంగా పండుగను చేసుకోవాలనిఅన్నారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రం కోలుకుంటుందని, పేదరికం లేని సమాజాన్ని స్థాపించేలా ఆ ప్రభువు కరుణ రాష్ట్రంపై ఉండాలని, క్రైస్తవులకు మెరుగైన సంక్షేమం అందించి వారి పురోగతికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏఎన్ఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత,పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) విగ్రహావిష్కరణ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ చిన్నం రామకృష్ణ, టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు(చంటీ) చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరావు ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా రామాపురంలో జన్మించారని, గుడివాడ రైల్వే స్టేషన్‌లో మొదలైన ఏఎన్ఆర్ సినీ ప్రయాణం తెలుగు తెరపైనే కాకుండా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో కూడా నిలిచేలా సాగిందన్నారు. ఎన్నో మరుపురాని పాత్రలు చేసిన ఏఎన్ఆర్ నంది అవార్డు, ఫిలింఫేర్ అవార్డు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుని కూడా అందుకున్నారని చెప్పారు. అలాగే నిర్మాత కూడా సేవలు చేశారని అన్నారు. ఏఎన్ఆర్ చివరిగా అక్కినేని కుటుంబంతో మల్టీస్టార్ చిత్రం 'మనం'లో నటించారని, ఆ మూవీ ప్రొడక్షన్‌లో ఉండగానే ఆయన మరణించారని చెప్పారు. ఆయన విగ్రహం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఏఎన్ఆర్ విగ్రహావిష్కరణ పాటు పడిన ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మదేశం వసంత్‌కుమార్, కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి గుర్రం ఏడుకొండలు, బి.ఆంజనేయరాజు, బండారు వెంకటేశ్వరరావు, కొరంగి మల్లీశ్వరి, యన్‌బీజీ.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రరావు

విశాలాంధ్ర- గన్నవరం: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గన్నవరం నియోజకవర్గ ప్రజలకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఏసుప్రభువు చూపిన మార్గం శాంతి, సహనం,ప్రేమ మార్గాలలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. ఈ క్రిస్మస్ పండగ మీ జీవితాల్లో కొత్త పుంతలు తొక్కాలని అన్నారు. ప్రతిఒక్కరూ ఆనందంగా జీవించాలని ఆ ప్రభువును వేడుకున్నారు.

క్రాంతికాలేజ్‌లో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - చల్లపల్లి : స్థానిక విజయ క్రాంతి జూనియర్, డిగ్రీ కాలేజ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ వేములపల్లి సురేష్, ఇమ్మనియెల్ మోజెస్ లు హాజరై మాట్లాడుతూ దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని అన్నారు. ఏసుక్రీస్తు ప్రేమను అందరికీ చూపడమే నిజమైన క్రిస్మస్ అని తనను తాను ప్రేమించినట్లే పొరుగు వారిని ప్రేమించాలన్నారు. క్రీస్తు బోధనలు పాటిస్తే గొప్పవారు అవుతారని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ తాత అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ

ప్రసాద్, పాస్టర్ రాజరత్నం, పాస్టర్ చైతన్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.